క్రిస్మస్ వేడుకల సందర్భంగా నాచారంలో కేక్‌కట్ చేస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , తదితరులు

నేరేడ్‌మెట్ డివిజన్, శ్రీకాలనీలోని బెతస్త చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి , తదితరులు

క్రీస్తు సందేశం లోకానికి మార్గదర్శకం

ఉప్పల్, మల్కాజిగిరి నియోజకవర్గాల్లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు .. పాల్గొన్న ఎమ్మెల్యేలు బండారి లక్ష్మారెడ్డి, మర్రి రాజశేఖర్‌రెడ్డి, కార్పొరేటర్లు

ఉప్పల్ జోన్ బృందం, డిసెంబర్ 25 : ఉప్పల్ నియోజకవర్గంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం పలు చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈమేరకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, తదితరులు హాజరై ప్రార్థనలు చేసి, కేక్ కట్ చేశారు. నాచారం, ఉప్పల్, హబ్సిగూడ, మల్లాపూర్, కాప్రా, ఏఎస్‌రావునగర్, చర్లపల్లి, రామంతాపూర్, చిలుకానగర్ ప్రాంతాల్లో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. సైనిక్‌పురిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. క్రీస్తు సందేశం లోకానికి మార్గదర్శకమని, యేసు క్రీస్తు లోకాన్ని సన్మార్గంలో నడిపించేందుకు ప్రజలకు సందేశం ఇచ్చారని అన్నారు. అలాగే.. మల్లాపూర్ డివిజన్ పరిధిలోని పలు చర్చిలలో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి, పాస్టర్లు, నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

నేరేడ్‌మెట్, డిసెంబర్ 25: మల్కాజిగిరి నియోజకవర్గంలో క్రిస్మస్ వేడుకలను ఆనందోత్సాహాలతో ఘనంగా జరుపుకున్నారు. సోమవారం ఆయా ప్రాంతాల్లోని చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మల్కాజిగిరి, నేరేడ్‌మెట్, మౌలాలి, అల్వాల్, తదితర ప్రాంతాల్లోని చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. నేరేడ్‌మెట్ డివిజన్, శ్రీకాలనీలోని బెతస్త చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ వేడుకల్లో పాస్టర్ రాజు, కార్పొరేటర్లు మీన, మురుగేష్, బీఆర్ఎస్ నాయకులు జీకే హన్మంతరావు, ఉపేందర్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు. అలాగే..మౌలాలి డివిజన్‌లోని పలు చర్చిలలో మాజీ ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్ పాల్గొని క్రిస్టియన్ సోదర, సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

జ్ఞాన్ ఫియస్టా నాలెడ్జ్ ఫెస్ట్..

నాచారంలోని డెక్కన్ స్ప్రింగ్స్ గ్లోబల్ స్కూల్‌లో జ్ఞాన్ ఫియస్టా నాలెడ్జ్ ఫెస్ట్‌ను నిర్వహించారు. ఈ మేరకు చైర్మన్ నవనీతరావు, ఎండీ కె.నవీన్ కుమార్, చీఫ్ ఆఫ్ అకాడమిక్స్ డాక్టర్ పవన్.కె.సాంబ, కోర్ హెడ్ ఆపరేషన్స్ కిశోర్‌కుమార్‌రెడ్డి, ప్రిన్సిపాల్ సుమమీనన్ హాజరైనారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు అంశాల్లో ప్రదర్శనలు చేపట్టారు. సీనియర్ ప్రిన్సిపాల్ స్వర్ణ, వైస్‌ప్రిన్సిపాల్స్ మణికంఠ, రమ్య, కో ఆర్డినేటర్ జానకి పాల్గొన్నారు. – *ఉప్పల్, డిసెంబర్ 25*

గ్రేటర్ విద్యార్థుల రాజకీయపార్టీ అధ్యక్షుడిగా నర్రా

కాప్రా, డిసెంబర్ 25 : గ్రేటర్ హైదరాబాద్ విద్యార్థుల రాజకీయపార్టీ అధ్యక్షుడిగా కాప్రా సర్కిల్ హెచ్‌బీకాలనీ కృష్ణానగర్‌కు చెందిన నర్రా సుఖేందర్‌రెడ్డి ఎన్నికయ్యారు. సోమవారం అమీర్‌పేటలోని రాష్ట్రపార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో సుఖేందర్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ ఫౌండర్ సునీల్‌కు,పార్టీ సభ్యులకు సుఖేందర్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

అల్వాల్ డివిజన్‌లోని బాలాజీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శ్రీవారి బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఇందులో భాగం గా సోమవారం శ్రీవారిని పురవీధుల్లో రంగ రంగ వైభవంగా ఊరేగింపు నిర్వహించారు.

– *నేరేడ్‌మెట్, డిసెంబర్ 25*

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

బోరని కమ్యూనిటీ ఆధ్వర్యంలో సోమవారం వెంకటాపురం డివిజన్‌లోని ఆర్టీసీ కాలనీలో మాజీ హోం మంత్రి మహమూద్‌అలీ.. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్‌తో కలిసి వంటశాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

– *నేరేడ్‌మెట్, డిసెంబర్ 25*

ఘనంగా అయ్యప్ప మహా పడిపూజలు

రామంతాపూర్, డిసెంబర్ 25 : రామంతాపూర్‌లోని పలు ప్రాంతాల్లో సోమవారం అయ్యప్ప మహా పడిపూజలు ఘనంగా జరిగాయి. అంతర్జాతీయ ఆర్యవైశ్యఫెడరేషన్ మేడ్చల్ జిల్లా యువజన కార్యదర్శి సాయికిరణ్ ఇంట్లో జరిగిన అయ్యప్ప మహాపడిపూజకు టూరిజం అభివృద్ధి మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా హాజరయ్యారు. అలాగే.. రామంతాపూర్ శంబుసాయి ఆధ్వర్యంలో జరిగిన మహాపడిపూజలో మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న నాగేశ్వర్‌రావు, నర్సింహ గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన మహాపడిపూజలో వందలామంది గురుస్వాములు పాల్గొన్నారు. ఈ మహాపడి పూజల్లో గురుస్వాములు, స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ అక్షింతల శోభాయాత్ర..

చర్లపల్లి, డిసెంబర్ 25 : శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ అక్షింతల శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు కుషాయిగూడ శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ప్రతినిధుల ఆధ్వర్యంలో సోమవారం కుషాయిగూడ శ్రీ శివాంజనేయస్వామి ఆలయం నుంచి కుషాయిగూడ, నాగార్జుననగర్ కాలనీ, చక్రీపురం, ఈసీఐఎల్ చౌరస్తా, కమలానగర్, రాధిక చౌరస్తా, ఏఎస్‌రావునగర్, హెచ్‌బీకాలనీ , తదితర ప్రాంతాల్లో శోభాయాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ.. జనవరి 1 నుంచి 15 వరకు ప్రతి ఇంటికి శ్రీరామస్పర్శ అక్షింతలు, అయోధ్య శ్రీరామ మందిరం చిత్రపటం, ఆహ్వాన పత్రికను అందజేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కుషాయిగూడ శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్రట్రస్ట్ ప్రతినిధులు అంజిరెడ్డి, చల్లా ప్రభాకర్, అంబటి వెంకటాచలం, గోపాల్‌చారి, కమల్‌పంత్, రమేశ్ యాదవ్, రామ్‌ప్రదీప్, అరుణ్, శ్రీకాంత్, వెంకట్, మహేశ్, బ్రహ్మచారి, నవీన్, పరశురాం, వీరేశ్, సాకేత్ గౌడ్, సురేశ్, రాహుల్, అనిల్, కిరణ్‌తో పాటు భక్తులు ల్గొన్నారు.

కుషాయిగూడ శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్రట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన శోభాయాత్రలో ప్రతినిధులు

క్రిస్మస్ వేడుకలు..

క్రిస్మస్ వేడుకల్లో భాగంగా సోమవారం ఉప్పల్‌లోని డీఎస్ఎల్ వద్ద ఏర్పాటు చేసిన స్నోమ్యాన్

ఉప్పల్‌లో దుస్తులు పంపిణీ చేస్తున్న క్రైస్తవ ప్రతినిధులు

మౌలాలి డివిజన్‌లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి తినిపిస్తున్న మాజీ ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్

అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్‌లో క్రిస్మస్ వేడుకల్లో చిన్నారులు



రామంతాపూర్‌లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో చిన్నారులకు కేక్ తినిపిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, తదితరులు

క్రిస్మస్‌ను పురస్కరించుకొని మల్లాపూర్‌లో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

చర్లపల్లి డివిజన్, వీఆర్‌కాలనీలోని పవర్ ఆఫ్ జీసస్ మినిస్ట్రీస్ చర్చిలో జరిగిన వేడుకల్లో పాస్టర్ రాజు, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి